ప్రజాశక్తి
ఆదివారం 31 డిసెంబర్ 2023 5
శ్రీ సత్యసాయి



నేరాలు తగ్గుముఖం

◆ సమర్థవంతంగా పోలీసు సేవలు ◆ ఎస్పీ మాధవరెడ్డి

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్



ఎస్పీ మాధవరెడ్డి

శ్రీ సత్యసాయి జిల్లాలో పోలీస్ శాఖ సమర్థవంతంగా పనిచేయడం వల్లే 2023లో నేరాలు గత సంవత్సరంతో పోలిస్తే 33 శాతం తగ్గాయని ఎస్పీ మాధవరెడ్డి తెలిపారు. శనివారం నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో 2023 జిల్లా నేరాలు, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు తీసుకున్న చర్యలను ఎస్పీ వివరించారు. 2022తో పోల్చుకుంటే 2023లో అన్ని రకాలైన నేరాలు నియంత్రణలో గణనీయమైన మార్పు కనిపించిందన్నారు. అసాంఘిక శక్తులపై నిఘా, అవగాహన కార్యక్రమాలు పోలీసు శాఖ పరిధిలో బాగా జరిగాయన్నారు. పీడీ యాక్ట్ ప్రయోగం, నాటుసారా, అక్రమ మద్యంపై ఉక్కుపాదం మోపడం, కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్‌పై ప్రత్యేక దష్టి సారించామన్నారు. గంజాయిని నియంత్రణకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. 2022లో మొత్తం 436 ప్రాపర్టీ నేరాల కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 353 కేసులు నమోదై 19.03 శాతం తగ్గుదల నమోదయిందన్నారు. రాత్రి దొంగతనాలకు సంబంధించి గతేడాది 115 నమోదు కాగా, 2023లో 100 కేసులు నమోదై 13.04 శాతం తగ్గుదల నమోదైందని చెప్పారు. సాధారణ దొంగతనాలకు సంబంధించి 2022లో 292 కేసులు, 2023లో 224 తగ్గాయన్నారు. క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్, మట్కా, కోడి పందేలపై ముమ్మర దాడులు కొనసాగించామన్నారు. అసాంఘిక కార్యక్రమాలపై 763 కేసులు నమోదు చేసి 2112 మందిని అరెస్ట్ చేశామన్నారు.

గంజాయి విక్రయాలపై ముమ్మరంగా దాడులు నిర్వహించి 16 కేసులు నమోదు చేసి 83 మందిని అరెస్టు చేశామని ఎస్పీ చెప్పారు. 548.17 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. జిల్లాలో పదే పదే నేరాలకు పాల్పడుతున్న 8 మందిపై పీడీ చట్టం ప్రయోగించామన్నారు. జిల్లాలో ఈ ఏడాది 493 కేసులు నమోదు చేసి 8894.97 లీటర్ల అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ (అత్యాచార నిరోధక చట్టం) కింద ఈ ఏడాది జిల్లా మొత్తం మీద 85 కేసులు నమోదయ్యాయన్నారు. జిల్లాలో రోడ్డు భద్రతా నిబంధనలపై వాహనదారులకు అవగాహన కార్యక్రమాలను నిరంతరాయంగా కొనసాగించామన్నారు. డ్రంకెన్ డ్రైవ్ పై ప్రత్యేక దష్టి పెట్టామన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఎరవి చట్టం ప్రకారం 70,668 కేసులు నమోదు చేసి రూ. 1,56,26,515 జరిమానా విధించామన్నారు. డ్రంకెన్ డ్రైవ్‌లో భాగంగా మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై 191 కేసులు నమోదు చేసి 191 మందిని అరెస్ట్ చేశామన్నారు. 2022లో 31 కిడ్నాప్ కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 20 కేసులు నమోదై 35.48 శాతం తగ్గుదల నమోదయ్యిందన్నారు.

మహిళలపై నేరాలకు సంబంధించి 2022లో 867 నమోదు కాగా, 2023లో 520 కేసులు నమోదై 40.02 శాతం తగ్గుదల నమోదయిందన్నారు. ఇందులో వరకట్న హత్యలు గత ఏడాది 7 కేసులు, నమోదు కాగా ఈ ఏడాది 2 కేసులు మాత్రమే నమోదై 71.42 శాతం తగ్గుదల నమోదయిందన్నారు. ఆత్మహత్యకు ప్రేరేపించిన కేసులకు సంబంధించి గతేడాది 32, ఈ ఏడాది 12 నమోదు అయ్యాయన్నారు. మహిళల కిడ్నాప్‌కు సంబంధించి 2022 లో 51 కాగా 2023లో 21 నమోదయ్యాయని చెప్పారు. మహిళలపై దౌర్జన్యం కేసుల్లో 2022లో 492 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 183 కేసులు నమోదయ్యాయన్నారు. 2022లో 69 పోక్సో కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 58 కేసులు నమోదై 15.94 శాతం తగ్గుదల నమోదయిందన్నారు.

2022లో 48 హత్య కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 27 నమోదై 43.75 శాతం తగ్గుదల నమోదయిందన్నారు. హత్యాయత్నం కేసులో 2022లో 63 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 59 కేసులు నమోదు అయ్యి 6.34 శాతం తగ్గుదల నమోదయిందన్నారు. 2022లో 39 అత్యాచార కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 29 నమోదై 25.64 శాతం తగ్గాయన్నారు. ఛీటింగ్ కేసులు 2022లో 246 నమోదు కాగా, ఈ ఏడాది 245 కేసులు నమోదయ్యాయని తెలిపారు. సైబర్ నేరాలు 2022లో 57 కేసులు నమోదు కాగా, ఈ ఏడాది 27 కేసులు నమోదైనట్లు చెప్పారు. 2022లో 664 కేసులు నమోదు కాగా 622 మంది ఆచూకీ కనుగోని తిరిగి కుటుంబ సభ్యులకు అప్పగించామన్నారు. ఈ ఏడాది 573 కేసులు నమోదు కాగా 429 మంది ఆచూకీ కనుగొని కుటుంబ సభ్యుల చెంతకు చేర్చామన్నారు.

ఈ ఏడాది స్పందనలో భాగంగా మొత్తం 2854 పిర్యాదులు స్వీకరించగా అందులో 2829 ఫిర్యాదులను పరిష్కరించామన్నారు. ఈ ఏడాది మొత్తం 667 ఫిర్యాదులు రాగా అందులో 346 మొబైల్ ఫోన్లు రికవరీ చేశామన్నారు. జిల్లాలో అనారోగ్యంతో మతి చెందిన పోలీస్ కుటుంబాలకు అన్ని విధాలుగా పోలీసు శాఖ ద్వారాగా అండగా నిలుస్తున్నామన్నారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్, పోలీసులకు ఫైరింగ్ రేంజ్ భూమి అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ ఏడాది నూతన జిల్లాలో పోలీసుల స్పోర్ట్స్ అండ్ గేమ్ మీట్స్ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. 2024లో జిల్లాలో శాంతిభద్రతలను పరిరక్షించి నేరాలను మరింతగా తగ్గించేందుకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు వాసుదేవన్, శ్రీనివాసులు, శ్రీలత, కంజక్షన్, హుస్సేన్ పీరా తదితరులు పాల్గొన్నారు.



హిందూపురం మున్సిపల్ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న కార్మికులు

కార్మికుల కన్నెర్ర

సమస్యల పరిష్కారం కోరుతూ మున్సిపల్ పారిశుధ్య కార్మికులు చేపట్టిన సమ్మె జిల్లా వ్యాప్తంగా ఉధృతంగా కొనసాగుతోంది. సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె శనివారం నాటికి 5వ రోజుకు చేరుకుంది. ఆయా మున్సిపాల్టీల పరిధిలో వివిధ రూపాల్లో కార్మికులు నిరసనలు చేస్తున్నారు. మున్సిపల్ కార్యాలయాల ముందు బైటాయించి ఆందోళనలు నిర్వహిస్తున్నారు. హిందూపురంలో తీవ్ర స్థాయిలో కార్మికులు ఆందోళన నిర్వహించారు.ప్రభుత్వం తీరుపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. పెనుకొండ సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద ఆకులు కట్టుకుని బైటాయించి నిరసన తెలిపారు. కదిరిలో నల్లదుస్తులు ధరించి ఒంటికాలుపై నిరసన తెలిపారు. పుట్టపర్తిలో భిక్షాటన చేశారు. వీరికి పలు కార్మిక సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు, ఉద్యోగులు మద్దతు తెలుపుతున్నారు.

◆ జిల్లాలో ఉధృతంగా మున్సిపల్ కార్మికుల సమ్మె
◆ హిందూపురంలో కౌన్సిల్ సమావేశం ముట్టడి
◆ అడ్డుకున్న పోలీసులు.. ఉద్రిక్తం..!



ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం మున్సిపల్ కాంట్రాక్టు పారిశుధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్లను తక్షణం పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక సమ్మె శనివారానికి 5వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మె హిందూపురంలో ఉధృతంగా మారింది. సమ్మెలో భాగంగా శనివారం సిపిఎం, సిఐటియు నాయకులతో కలసి పారిశుధ్య కార్మికులు మున్సిపల్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. కౌన్సిల్ సమావేశం జరుగుతున్న విషయం తెలుసుకున్న నాయకులు వినతిపత్రం ఇవ్వటానికి కౌన్సిల్ హాలు వద్దకు వెళ్లడానికి ప్రయత్నం చేశారు. దీంతో కార్మికులను పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు, కార్మికుల మధ్య తీవ్ర తోపులాట చోటుచేసుకుంది. తోపులాటలో ముగ్గురు మహిళా కార్మిలకు స్వల్ప గాయాలయ్యాయి. చివరికి నాయకులతో పాటు మహిళా కార్మికులు కౌన్సిల్ హాల్ ముందు కూర్చున్నారు. పోలీసులు తమకు క్షమాపణ చెప్పాలంటూ డిమాండ్ చేశారు. మహిళా పోలీసులు లేకుండా మహిళలపై పోలీసులు ఎలా అడ్డుకుంటారని సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతియాజ్ సిఐ శ్రీనివాస్‌ను ప్రశ్నించారు. తమ న్యాయమైన సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్లాలని వస్తే పోలీసులు అడ్డుకోవడం తగదన్నారు. 30 నిమిషాలకు పైగా కౌన్సిల్ హాల్ ముందు తీవ్ర ఘర్షణ వాతావరణం నెలకొంది. చివరకు సిఐ శ్రీనివాస్ వచ్చి అందరికి సర్ది చెప్పడంతో శాంతించారు. తమ న్యాయమైన డిమాండ్లను కౌన్సిల్ అజెండాలో పెట్టి...దానిని అమోదం తెలిపి ప్రభుత్వానికి పంపాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు జెడ్‌పి శ్రీనివాసులు, నాయకులతో పాటు ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు మల్లికార్జున, జగదీష్, నాయకులు ఆనంద్, గురునాథ్, బాబయ్య, చంద్ర, రంగనాథ్, సిఐటియు నాయకులు రాజప్ప, రామకృష్ణ, కిరణ్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ, రామచంద్రతో పాటు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.



కార్మికులను అడ్డుకుంటున్న పోలీసులు (తోపులాటలో గాయపడి రోదిస్తున్న మహిళా కార్మికురాలు)

వైసీపీలో కొనసాగుతున్న రాజీనామాల పర్వం

ప్రజాశక్తి కదిరి అర్బన్

నియోజకవర్గ వ్యాప్తంగా వైసీపీలో రాజీనామాల పర్వం కొనసాగుత ఉంది. అందులో భాగంగానే మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపాలిటీ చెందిన 16మంది వైసిపికౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్ కు రాజీనామా పత్రాలు అందజేశారు. 14 మంది కౌన్సిలర్లు ఇద్దరు కోఆప్షన్ మెంబర్లు రాజీనామా పత్రాలను అందజేసినట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీహరి బాబు తెలిపారు. అంతేకాకుండా ఖాద్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం పాలకమండలి చైర్మన్ గోపాలకృష్ణతో పాటు పాలకమండలి సభ్యులు తమ రాజీనామా పత్రాలను దేవాదాయశాఖ అధికారి శంకరయ్యకు అందించారు. ఎమ్మెల్యే సిద్ధారెడ్డికి టిక్కెట్టు ఇవ్వకుండా పార్టీకి పని చేయని వ్యక్తికి టికెట్ ఇవ్వడం జీర్ణించుకోలేక పదవులకు రాజీనామా చేస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే నివాసానికి వెళ్లి రాజీనామా పత్రాలు సమర్పించినట్లు ఆయనకు తెలిపారు.

తనకల్లు : ఎమ్మెల్యే సిద్ధారెడ్డికి మద్దతుగా రాజీనామాల పర్వం కొనసాగుతూ ఉంది. కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మార్పు ఉంటందన్న ఊహాగానాలతో తాము తమ పదవులకు రాజీనామా చేస్తున్నట్లు తనకల్లు మండలంలో పలువురు ప్రజాప్రతినిధులు తెలిపారు. ఎంపీపీ వైవి. కౌసల్య, వైస్ ఎంపీపీ , సర్పంచులు సహ మండలంలోని 10 మంది ఎంపిటీసీలు తమ పదవులకు పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు.

గోరంట్ల రూరల్ : గోరంట్ల మండల కేంద్రంలో స్థానిక ఎమ్మెల్యే శంకర్ నారాయణ అభిమానులు, వైసిపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. శంకరనారాయణకు వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడం లేదన్న ఊహాగానాల నేపథ్యంలో ఆయన అభిమానాలు శనివారం నిరసన వ్యక్తం చేశారు. స్థానిక వైసిపి కార్యాలయం నుండి ఉమ్మయ్య గారి పల్లి నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహం నిరసన ర్యాలీ నిర్వహించారు. శంకరన్న జై... ఉషశ్రీ నై.. అంటూ నినాదాలు చేశారు. పార్టీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాకున్నా తాను పెనుకొండ నుండి పోటీ చేస్తా అని ఉషశ్రీ చెప్పడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. శంకరనారాయణకు టికెట్ ఇవ్వకపోతే ఊరుకునేది లేదని తెగేసి చెప్పారు. ఈకార్యక్రమంలో సెంట్రల్ బ్యాంక్ డైరక్టర్ పాటూరి శంకర్ రెడ్డి, గోరంట్ల సర్పంచి నాగేనాయక్, వైస్ ఎంపీపీ నాగభూషణ్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ డైరక్టర్ ఫక్రుద్దీన్, కమ్మవారిపల్లి సర్పంచి శివమణి రెడ్డి, అంగడి నారాయణరెడ్డి, విజయసింహారెడ్డి, కాంగారెడ్డిపల్లి గోవిందరెడ్డి, సమరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కదిరిలో రాజీనామా పత్రాలు అందజేస్తున్న కౌన్సిలర్లు

పెనుకొండ : పెనుకొండ వైసిపి ఎమ్మెల్యే టికెట్‌ను మరొక్కసారి శంకర్ నారాయణ కు ఇవ్వాలని ఈ విషయంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి పునరాలోచించాలని నగర పంచాయతీ ఛైర్మన్‌ఉమర్ ఫరూక్ కోరారు. శనివారం పట్టణంలోని నగర పంచాయతీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కౌన్సిలర్ లతో కలిసి అయన మాట్లాడారు. వైసిపి తరపున పెనుకొండ ఎమ్మెల్యే టికెట్ శంకర్‌నారాయణకే ఇవ్వాలని అధిష్టానాన్నికోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ సునీల్, కౌన్సిలర్లు రఘునాథరెడ్డి, తయుబ్, సద్దాం, రామాంజనేయులు, భాస్కర్ నాయక్, శేషాద్రి, మహిళా కౌన్సిలర్లు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



కొత్తచెరువులో సచివాలయం ముందు బైటాయించిన అంగన్వాడీలు

ఉప్పెనలా ఉద్యమం

ఆగని అంగన్‌వాడీల పోరు

జిల్లాలో అంగన్‌వాడీల ఉద్యమం ఉప్పెనలా కొనసాగుతోంది. ఎన్నికల హామీలు అమలు చేయాలని కోరుతూ అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె శనివారం నాటికి 19వ రోజుకు చేరుకుంది. మొక్కవోని పోరాట సంకల్పంతో వీరు జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తున్నారు. కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గ్రాట్యుటీ అమలు చేయాలని, ఎఫ్‌ఆర్ఎస్ యాప్ రద్దు చేసి పనిభారం తగ్గించాలనే తదితర డిమాండ్లతో సమ్మెను కొనసాగిస్తున్నారు. దీక్షా శిబిరాల వద్ద రోజుకో రూపంలో నిరసన తెలియజేస్తున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని అడుగడుగునా ఎండగడుతున్నారు. సమ్మెను ప్రారంభించి 19 రోజులు అవుతున్నా ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడంపై అంగన్‌వాడీలు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

వార్త 6లో

ఎస్ఎస్ఎ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి



నిరసన శిబిరంలో మాట్లాడుతున్న జెఎసి నాయకులు

ప్రజాశక్తి పుట్టపర్తి రూరల్

ఎస్ఎస్ఎలో పనిచేస్తున్న ఉద్యోగులకు వెంటనే ఉద్యోగ భద్రత కల్పించాలని ఉద్యోగ జేఏసీ పట్టణ అధ్యక్షులు లింగ రామ్మోహన్ డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్-ఎస్ఎ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె 11వ రోజైన శనివారం కొనసాగింది. ఈసందర్భంగా ఆర్‌డిఒ కార్యాలయం ముందు సర్వ శిక్ష ఉద్యోగులు నిరసన కొనసాగించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యోగులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ పాదయాత్రలో ఇచ్చిన మాటలు మరచి నేను విన్నాను, నేను ఉన్నాను అని చెప్పే జగన్ సమ్మె 11వ రోజుకు చేరుకున్నా ఎక్కడ ఉన్నాడో తెలియకుండా ఉందని విమర్శించారు. తమ డిమాండ్లను సాధించేంతవరకు సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల, అవుట్‌సోర్సింగ్‌ఉద్యోగుల ఫెడరేషన్ జెఎసి జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులు ఇఎస్. వెంకటేష్; జిల్లా అధ్యక్షులు ప్రధాకార్యదర్శి రామన్న, ఓబులేసు, ముకుంద, నాగరాజు, వెంకటరమణ, బాబ్జాన్, రవి పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ వేడుకలు

ప్రజాశక్తి-హిందూపురం

ఎస్ఎఫ్ఐ 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం పట్టణంలోని బిసి కళాశాల వసతి గృహంలో ఆసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బాబావలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరించారు. అనంతరం బాబావలి మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ ఆవిర్భావం, చేస్తున్న పోరాటాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గురునాథ్, బాబా ఫక్రోద్దీన్, సుభాష్, హేమంత్, జగదీష్, వినయ్, ఎంజారప్ప, వీర, మంజునాథ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



హిందూపురంలో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న నాయకులు, విద్యార్థులు

కొత్తచెరువు : మండల కేంద్రంలోని విశ్వ భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆవిర్భావ వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వేణు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగార్జున, రాష్ట్ర కమిటీ సభ్యులు బాబ్జాన్, జిల్లా ఉపాధ్యక్షులు పవన్ కుమార్ , ఇతర విద్యార్థి సంఘ నాయకులు హరి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగి ఆత్మహత్య

ప్రజాశక్తి ధర్మవరం టౌన్



మృతుడు పురుషోత్తం

ఉద్యోగం రాలేదని తీవ్ర మనస్థాపానికి గురైన ఓ యువకుడు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన శనివారం ధర్మవరం పట్టణంలో చోటు చేసుకుంది. టూటౌన్ పోలీసులు తెలిపిన వివరాలు... పట్టణంలోని చంద్రబాబునగర్‌కు చెందిన రాము కుమారుడు పురుషోత్తం (25) డిగ్రీ పూర్తి చేశాడు. ఉద్యోగం కోసం ప్రయత్నిస్తూనే మరో వైపుపట్టుచీరల వ్యాపారం కూడా చేస్తూ తల్లిదండ్రులకు తోడుగా ఉన్నాడు. అయితే వ్యాపారంలో నష్టం వచ్చి రూ.3లక్షల దాకా అప్పులుచేశాడు. అప్పులు ఎలా తీర్చాలని ఒక ప్రక్క,మరో పక్క ఉద్యోగం రాలేదని మనస్థాపానికి గురవుతుండేవాడు. ఈ క్రమంలో ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న టూటౌన్ పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతుని కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఘనంగా పివిఎస్ పాఠశాల వార్షికోత్సవం

ప్రజాశక్తి ముదిగుబ్బ

మండల కేంద్రంలోని పివిఎస్ స్కూల్‌లో శనివారం ఆ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ఏర్పడి 13 సంవత్సరాలు అయిన నేపథ్యంలో పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. చిన్నారులు ఆట పాటలతో ఉత్సాహంగా వార్షికోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పివిఎస్ కళాశాల కరస్పాండెంట్ నాయుడు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు

నవరత్నాలు కాదు.. నవమోసాలు : టిడిపి

ప్రజాశక్తి మడకశిర

రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అమలు చేస్తున్నది నవరత్నాలు కాదని నవ మోసాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి గుండుమల తిప్పేస్వామి ఆరోపించారు. ఈ మేరకు ఆయన పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతు ఎన్నికల హామీలను అమలు చేయడంలో సిఎం జగన్ విఫలమయ్యారని విమర్శించారు. పాదయాత్ర సమయంలో ఇచ్చిన హామీల్లో 85శాతం అమలు చేయలేదని ఆరోపించారు. సిఎం జగన్ వైఫల్యాలపై టిడిపి రూపొందించిన పుస్తకాన్ని ఈసందర్భంగా ఆయన విడుదల చేశారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షులు మనోహర్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్, మండల కన్వీనర్లు మద్దనకుంటప్ప, లక్ష్మీ నారాయణ, కౌన్సిలర్ ఉమాశంకర్, జిల్లా నాయీ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రామాంజినేయులు, సీనియర్ నాయకులు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అనంత బాలోత్సవానికి ఆత్మీయ ట్రస్టు విరాళం

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

ఉమ్మడి అనంతజిల్లా వ్యాప్తంగా ఉన్న పిల్లలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసేందుకు ఫిబ్రవరిలో నిర్వహించే అనంత బాలోత్సవానికి ధర్మవరానికి చెందిన ఆత్మీయట్రస్టు విరాళం అందజేసింది. ఈ మేరకు శనివారం అనంతపురంలో బాలోత్సవ కమిటి ఆర్గనైజింగ్ సెక్రటరీ సావిత్రికి ట్రస్టు చైర్మన్ శెట్టిపి జయచంద్రారెడ్డి, సభ్యులు రమణయ్య, భూతన్న, జస్వంత్, కృష్ణ తదితరులు రూ.20వేలు విరాళాన్ని అందజేశారు.

రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిన జగన్ : పల్లె

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించి అప్పులపాలు చేశారనిమాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి విమర్శించారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో 730 హామీలు ప్రజలకు ఇచ్చాడని అయితే ఇందులో 109 మాత్రమే అమలు చేశాడని అన్నారు. 85 శాతం హామీలు అమలు చేయకుండా 99 శాతం అమలు చేశామని జగన్ చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. దేశంలో రాజధాని లేని రాష్ట్రం ఏదైనా ఉందంటే అది ఒక ఆంధ్ర ప్రదేశ్ మాత్రమే అన్నారు. నాలుగున్నర సంవత్సరాలు అయినా తమ సమస్యలు పట్టించుకోలేదని కార్మికులు సమ్మెబాట పట్టారన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో పుట్టపర్తిలో ఎక్కడపడితే అక్కడ చెత్తాచెదారం పేరుకుపోయి పారిశుధ్యం లోపించిందన్నారు. అన్ని వర్గాల ప్రజలకు జగన్ ప్రభుత్వంలో న్యాయం జరగలేదన్నారు. ఈనేపథ్యంలో ఎన్నికలు ఎప్పుడు వస్తాయా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని వ్యాఖ్యానించారు. తగిన సమయంలో ప్రజలు జగన్‌కు బుద్ధి చెబుతారని అన్నారు.

'కరోనా మరణం కాదు'..!

ప్రజాశక్తి పుట్టపర్తి రూరల్

జిల్లాకేంద్రంలోని సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిలో వ్యక్తి మృతికి కారణం కరోనా కాదని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పేర్కొన్నారు. శనివారం సాయంత్రం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కృష్ణారెడ్డి, డిప్యూటీ వైద్యాధికారి ఐనొద్దీన్ మాట్లాడారు. జిల్లాలో కోవిడ్ బాధితులు ఎవరూ లేరన్నారు. ప్రజలు కోవిడ్ పై వచ్చే పుకార్లను నమ్మి భయాందోళనకు గురికానవసరం లేదన్నారు.ముందస్తు చర్యలలో భాగంగా ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా గల 41 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఒక్కొక్క ఆరోగ్య కేంద్రం పరిధిలో 150 కోవిడ్ పరీక్ష కిట్లను అందుబాటులో ఉంచామన్నారు. పుట్టపర్తి ఆసుపత్రిలో శుక్రవారం మృతిచెందిన వ్యక్తికి ఇదివరకే అనారోగ్య సమస్యలు ఉన్నాయని ఆ సమస్యతోనే ఆయన మృతి చెందారని వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు కోవిడ్ కేసులు నమోదు కాలేదని చెప్పారు.

సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తాం



మడకశిరలో వినూత్న నిరసన



సోమందేపల్లిలో వినతిపత్రం అందజేస్తున్న అంగన్వాడీలు



ముదిగుబ్బలో వినతిపత్రం అందజేస్తున్న అంగన్వాడీలు

మడకశిర రూరల్ : పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్వాడి కార్యకర్తలు వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. 19వ ఆకారంతో కూర్చొని నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

సోమందేపల్లి : మండలంలోని అంగన్వాడీలు యూనియన్ సభ్యురాలు చంద్రకళ ఆధ్వర్యంలో మేజర్ పంచాయతీ లోని ఒకటవ సచివాలయం వద్ద సమ్మె నిర్వహించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సచివాలయ సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడీలు పాల్గొన్నారు.

కొత్తచెరువు : ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తామని సిఐటియు డివిజన్ నాయకులు అంజి, అంగన్వాడీల మండల ప్రధాన కార్యదర్శి షర్మిల హెచ్చరించారు. శనివారం కొత్తచెరువు లో ఒకటవ సచివాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీలు సమ్మె కొనసాగించారు. అనంతరం మేజర్ పంచాయతీ కార్యదర్శి గోపాల్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రావణి, నిర్మల ,మనీ, ఆకులమ్మ, నారాయణమ్మ, సుబ్బలక్ష్మి ,పద్మావతి, భారతి ,శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు. ,అంగనవాడి వర్కర్లు, ఆయాలు, పాల్గొన్నారు.

ఓబుళదేవర చెరువు : తమ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వా తీరును నిరసిస్తూ శనివారం మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం ముందు అంగన్వాడీలు సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ప్రాజెక్టు అధ్యక్షురాలు ఆశీర్వాదమ్మ, సిఐటియు మండల కార్యదర్శి శ్రీరాములు, జయమ్మ, కళావతి, తదితరులు పాల్గొన్నారు.

కదిరి అర్బన్ : 19 రోజులుగా అంగన్వాడి వర్కర్స్ సమ్మె చేస్తున్నా సైకో జగన్మోహన్ రెడ్డికి కనపడకుండా వినపడకుండా నటిస్తున్నాడని సిఐటియు నాయకులు విమర్శించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద అంగన్వాడీల నిరవధిక సమ్మె శనివారం కొనసాగింది. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

రొద్దం : అంగన్వాడీలకు మండలంలో ఉన్న సచివాలయ సిబ్బంది సహకరించాలని అంగన్వాడీలు వినతి పత్రం అందజేశారు. తమ సమస్యలు గుర్తించి మద్దతుగా నిలవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు జయమ్మ, శ్యామల, గౌరి, అనూష ,అనిత, అరుణ తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షి : మండలం పరిధిలోని 13సచివాలయాల్లో ఆయా పరిధిలోని అంగన్వాడీలు వినతి పత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ధనమ్మ, రత్నమ్మ, భాగ్యమ్మ, పార్వతి, శశికళ, శివమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : అంగన్వాడీలు తమ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. శనివారం అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో పట్టణంలోని సచివాలయాల్లో వినతి పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్, మండల కార్యదర్శి బాబావలి, అంగన్వాడి వర్కర్స్ అండ్ యూనియన్ నాయకురాలు బావమ్మ, మాబున్నీసా, జ్యోతి, ఫరీదా, ఉషారాణి, శోభా, పద్మ, రామ్ లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నల్లచెరువు : మండల కేంద్రంలోని గ్రామ సచివాలయాన్ని శనివారం అంగన్వాడీ వర్కర్లు సిఐటియు నాయకులు ఆధ్వర్యంలో ముట్టడించారు. అంగన్వాడీలు సమ్మెలో ఉంటే మీరెలా విధులు నిర్వహిస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు రామకృష్ణ, రైతు సంఘం జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రీరాములు, వ్యవసాయ కార్మిక సంఘం రమేష్, అంగన్వాడీ నాయకురాలు సుజాత, పద్మావతి, సరస్వతి, వివిధ గ్రామాలకు చెందిన అంగన్వాడీలు పాల్గొన్నారు.

తనకల్లు : తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు సమ్మె నిర్వహించారు. వారికి సిఐటియు జిల్లా నాయకులు జివిఎల్ నరసింహులు, మండల రైతు సంఘం నాయకులు రమణ, సిఐటి యు జిల్లా కౌన్సిల్ సభ్యులు వేమన్న తదితరులు మద్దతు తెలిపారు.

ధర్మవరం టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరిని వీడనాడాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు చంద్రకళ పేర్కొన్నారు. సమ్మెలోభాగంగా సచివాలయాల వద్ద నిరసన చేసి అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు పోతక్క, దీనా, మాంచాలిని దేవి, అనిత, క్రిష్ణవేణి, భువనేశ్వరి, లలిత పాల్గొన్నారు.

ముదిగుబ్బ : అంగన్వాడీలు జొన్నల కొత్తపల్లి గ్రామ సచివాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్షురాలు రజియా, అంగన్వాడీలు పాల్గొన్నారు

హిందూపురం : అంగన్వాడీలు పట్టణంలో ర్యాలీ నిర్వహించి తమ సమస్యలను పరిష్కరించాలని సచివాలయాల్లో వినతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి లావణ్య, సెక్టర్ లీడర్లు పద్మ, భారతి, వరలక్ష్మి, శిరీష, నాగమ్మ పెద్ద ఎత్తున అంగన్వాడీలు పాల్గొన్నారు.

అమరాపురం : మండల వ్యాప్తంగా అంగన్వాడీలు తమ సమస్యలు పరిష్కరించాలని సచివాలయాల్లో వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు పాల్గొన్నారు.

అంగన్వాడీలపై 'వెల్ఫేర్' అసభ్య ప్రవర్తన



స్టేషన్ ముందు బైటాయించిన అంగన్వాడీలు



ఎస్ఐకు ఫిర్యాదు చేస్తున్న అంగన్వాడీలు

నిలదీసిన సిఐటియు నాయకులు. పోలీసు స్టేషన్‌లో పరస్పర ఫిర్యాదు

ప్రజాశక్తి:- చిలమత్తూరు

అంగన్వాడీలు శనివారం అన్ని సచివాలయాల వద్ద నిరసన తెలిపి వినతి పత్రాలు అందజేశారు. అయితే అంగన్వాడీలో పిల్లలకు పాలు అందుచేసేందుకు అంగన్వాడీలు వెల్ఫేర్ వద్ద బయోమెట్రిక్ తప్పని సరిగా వేయల్సి ఉంటుంది. దీనీ కోసం కోడూరు సచీవాలయం వద్ద సమ్మె జరుగుతున్న సమయంలో సుబ్బరావు అంగన్వాడీ మెయిన్ సెంటర్ టీచర్ రిహాణ, అంజనీతాండకు చెందిన అంగన్వాడీ టీచర్ రమణీబాయ్ బయోమెట్రిక్ వేసేందుకు వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీకాంత్ వద్దకు వెళ్లారు. ఆసమయంలో శ్రీకాంత్ అంగన్వాడీల పట్ల దురుసుగా ప్రవర్తించారు. కనీసం బయోమెట్రిక్ డివైజ్ తెచ్చుకోలేవా అని ఏక పదజాలంతో మాట్లాడారు. అంతే కాకుండా 'మీరు సమ్మె చేస్తారు.. ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నారు' అని కించపరిచారు. విషయం తెలుసుకున్న అంగన్వాడీ లీడర్లు, సిఐటియు నాయకులు కోడూరు -2 వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీకాంత్‌ను నిలదీశారు. అయితే వెల్ఫేర్ వారి పట్ల కూడా దురుసుగా ప్రవర్తించాడు. 'నన్నే నిలదీస్తారా.. అప్రాల్ పది పాసై తెచ్చుకున్న ఉద్యోగాలు మీవి.. బిటెక్ చేసి తెచ్చుకున్న ఉద్యోగం నాది.. నన్నే నిలదీస్తారా' అంటూ వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'మీకిచ్చే రూ. 11 వేలే ఎక్కువ పైగా పొద్దున్నే సచివాలయం ముందు వచ్చి మా తల తింటున్నా'రని ఉద్యమాన్ని,మహిళలను అపహేళన చేశారు. అంతేకాకుండా మీ అంతు చూస్తా మీపై స్టేషన్ లో ఫిర్యాదు చేస్తా అని బెదిరించారు. ఈ క్రమంలో తమపై దురుసుగా అసభ్యకరంగా ప్రవర్తించిన వెల్ఫేర్ అసిస్టెంట్ పై చర్యలు తీసుకోవాలని అంగన్వాడీలు సిఐటీయు నాయకులు చిలమత్తూరు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విశయం తెలుసుకున్న వెల్ఫేర్ అసిస్టెంట్ శ్రీకాంత్, తోటి ఉద్యోగులు కలసి సిఐటియు నాయకులు తమపై దాడిచేశారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ప్రవీణ్ కుమార్, లక్ష్మినారాయణ, రామచంద్ర, చందు అంగన్వాడీ యూనియన్ నాయకులు శోభమ్మ, పద్మావతి, రామతులసి, వనజమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు,కదిరి

I.A.No.622/2022 in O.S.No.876/2022

Between:

1.బుర్ర శ్రీరాములు, తండ్రి బి.వెంగముని,

2.బుర్ర ధనుంజయ ప్రసాద్, తండ్రి బి.శ్రీరాములు Both arre Residing at D.No:1-280, దొరిగల్లు రోడ్డు, ముదిగుబ్బ గ్రామం మరియు మండలం, శ్రీ సత్యసాయి జిల్లా. ...పిటీషనర్/వాదులు

మరియు

బుర్ర పుల్లమ్మ మరియు 16 మంది ...రెస్పాండెంట్స్/ప్రతివాదులు

R3:R.V.చెన్నదేవి, W/o R.V.రమేష్, Near Union Bank Vempalli Village & Mandal, Y.S.R.Kadapa Dist.

R9:చిన్నకోట్ల పెద్ద నాగప్ప, తండ్రి సి.వెంగముని, Residing Near రమణ స్కూల్ Near చలిమిబావి ముదిగుబ్బ గ్రామం మరియు మండలం, శ్రీ సత్యసాయి జిల్లా.

R3 & R9 కు Notice

ఇందుమూలముగా 3వ రెస్పాండెంట్ అయిన R.V.చెన్నదేవి, W/o R.V.రమేష్, Near Union Bank Vempalli Village & Mandal, Y.S.R.Kadapa Dist. మరియు 9వ రెస్పాండెంట్ అయిన చిన్నకోట్ల పెద్ద నాగప్ప, తండ్రి సి.వెంగముని, Residing Near రమణ స్కూల్ Near చలిమిబావి ముదిగుబ్బ గ్రామం మరియు మండలం, శ్రీ సత్యసాయి జిల్లా అయిన మీకు తెలియజేయడము ఏమనగా పిటీషనర్స్ తన పిటిషన్‌లో కనబరచిన షెడ్యూలు దాఖలా ఆస్తికి ఎటువంటి క్రయ విక్రయాలు జరపకూడదని టెంపరరి ఇంజంక్షన్ కొరకు పిటిషన్ దాఖలు చేసుకున్నారు. సదరు పిటిషన్‌లో మీ హాజరు నిమిత్తం 03/01/2024 వ తేదిన వాయిదా వున్నది. సదరు తేదిన మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని ఉదయం 10:30 ని॥లకు పై తెలిపిన కోర్టులో హాజరు అయి మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను.లేని యెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది:03/01/2024

స్థలం: కదిరి

కె.చౌడప్ప, బి.ఎస్సీ, ఎల్.ఎల్.బి,
పిటీషనర్స్ తరుపున వకీలు, కదిరి
శ్రీ సత్యసాయి జిల్లా. సెల్: 9966350645

మహారాజశ్రీ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు,కదిరి

O.S.No.876/2022

Between:

1.బుర్ర శ్రీరాములు, తండ్రి బి.వెంగముని,

2.బుర్ర ధనుంజయ ప్రసాద్, తండ్రి బి.శ్రీరాములు Both arre Residing at D.No:1-280, దొరిగల్లు రోడ్డు, ముదిగుబ్బ గ్రామం మరియు మండలం, శ్రీ సత్యసాయి జిల్లా. ...వాదులు

మరియు

బుర్ర పుల్లమ్మ మరియు 16 మంది ...ప్రతివాదులు

D3:R.V.చెన్నదేవి, W/o R.V.రమేష్, Near Union Bank Vempalli Village & Mandal, Y.S.R.Kadapa Dist.

D9:చిన్నకోట్ల పెద్ద నాగప్ప, తండ్రి సి.వెంగముని, Residing Near రమణ స్కూల్ Near చలిమిబావి ముదిగుబ్బ గ్రామం మరియు మండలం, శ్రీ సత్యసాయి జిల్లా.

3వ ప్రతివాది మరియు 9వ ప్రతివాదులకు దావా సమను

ఇందుమూలముగా 3వ ప్రతివాది అయిన R.V.చెన్నదేవి, W/o R.V.రమేష్, Near Union Bank Vempalli Village & Mandal, Y.S.R.Kadapa Dist. మరియు 9వ ప్రతివాది అయిన చిన్నకోట్ల పెద్ద నాగప్ప, తండ్రి సి.వెంగముని, Residing Near రమణ స్కూల్ Near చలిమిబావి ముదిగుబ్బ గ్రామం మరియు మండలం, శ్రీ సత్యసాయి జిల్లా అయిన మీకు తెలియజేయడము ఏమనగా వాదులు తన దావాలో కనబరచిన షెడ్యూలు దాఖలా ఆస్తిపై భాగపరిష్కారం కొరకు దావా దాఖలు చేసుకున్నారు. సదరు దావాలో మీ హాజరు నిమిత్తం 03/01/2024 వ తేదిన వాయిదా వున్నది. సదరు తేదిన మీరు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని ఉదయం 10:30 ని॥లకు పై తెలిపిన కోర్టులో హాజరు అయి మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను.లేని యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా తేది:03/01/2024

స్థలం: కదిరి

కె.చౌడప్ప, బి.ఎస్సీ, ఎల్.ఎల్.బి,
వాదిపరం వకీలు, కదిరి
శ్రీ సత్యసాయి జిల్లా. సెల్: 9966350645

మున్సిపల్ కార్మికుల కన్నెర్ర



పుట్టపర్తిలో భిక్షం అడుగుతూ కార్మికుల నిరసన

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

మున్సిపల్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా శనివారం భిక్షం ఎత్తి నిరసన తెలిపారు. సిఐటియు మున్సిపల్ కార్మిక సంఘాలు నాయకులు పట్టణంలో దుకాణాల వద్ద, హోటళ్ల వద్ద, ప్రజల వద్ద భిక్షం అడిగారు. 'ధర్మం చేయండి ప్రభో .. జగన్ మాకు న్యాయం చేయలేద'ంటూ భిక్షం ఎత్తారు. మున్సిపల్ కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు ఈ విధంగా భిక్షమెత్తి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, సిఐటియు పట్టణ కార్యదర్శి పైపల్లి గంగాధర్, మున్సిపల్ ఇంజనీరింగ్ పారిశుధ్య కార్మిక సంఘాల నాయకులు నాగార్జున, పెద్దన్న, రామయ్య, గోవిందు, నరసింహులు, పోతులయ్య తదితరులు పాల్గొన్నారు.

కదిరి అర్బన్ : మున్సిపల్ కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన నిరవధిక సమ్మె శనివారానికి 5 వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా శనివారం మున్సిపల్ కార్మికులు నల్ల దుస్తులను ధరించి ఒంటి కాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 5 రోజుల నుండి సమ్మె చేస్తుంటే ప్రభుత్వం చూసి చూడనట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు జనార్ధన, తిరుపాలు, బాలకృష్ణ, రాజు, సూరి, చంద్రప్ప, రాజేష్‌తో పాటు సిఐటియు నాయకులు జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పెనుకొండ : నగర పంచాయతీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం సబ్ కలెక్టర్ ముందు సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులు అడవి మనుషులాగా తమ శరీరానికి ఆకులు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ జగన్ పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బాబావలి, తిప్పన్న, పంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు చిన్న వెంకటేష్, ఇ. వెంకటేష్, రిక్షా నర్సింహులు, తిప్పన్న, శాంతమ్మ, ముత్యాలు, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్ తీరుపై కౌన్సిలర్ల ఆగ్రహం



కౌన్సిల్‌లో ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సభ్యులు

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం పురపాలక సంఘ కార్యాలయంలో శనివారం జరిగిన కౌన్సిల్‌మీట్‌కు హాజరయ్యే విషయంలో కమిషనర్ తీరు పట్ల కౌన్సిలర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శ ని వా రం మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ అధ్యక్షతన మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం జరిగింది. మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ సమావేశానికి హాజరుకాకపోవటంతో చైర్‌పర్సన్ ఇంద్రజను సభ్యులు ప్రశ్నించారు. మున్సిపల్ శాఖ మంత్రి, డిఎంఎల విడియో కాన్ఫరెన్సులో ఉన్నారని అది పూర్తి అయిన వెంటనే సమావేశానికి వస్తారని చెప్పారు. దీంతో అధికార పార్టీ కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.కమిషనర్ సమావేశానికి రాక పోతే సమావేశాలు ఎందుకు నిర్వహిస్తారు.. ఎవరి ముందు సమస్యలను చర్చించాలని అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్లు సమావేశాన్ని బహిష్కరించి వెళ్లిపోయారు. వీరితో పాటు మున్సిపల్ చైర్‌పర్సన్ ఇంద్రజ సైతం సమావేశ భవనం నుంచి తన చాంబర్‌కు వెళ్లి పోయారు. ప్రతి పక్షంలో ఉన్నా టిడిపి కౌన్సిలర్లు సమావేశాన్ని నిర్వహించాలని నినాదాలు చేశారు. ఈ సందర్బంగా కౌన్సిలర్లు రమేష్ కుమార్, రాఘవేంద్ర, సీతాలక్ష్మి, మంజుళలు మాట్లాడుతు కమిషనర్ రాలేదని అధికార పార్టీ కౌన్సిలర్లు, చైర్‌పర్సన్ సమావేశాన్ని బహిష్కరించి పోవడం చూస్తుంటే వీరికి ప్రజా సమస్యలు పట్టడం లేదన్నారు. గతంలో ఇదే కమిషనర్ ఇద్దరు సభ్యులు ఆలస్యంగా వచ్చారని వాయిదా వేసి మినిట్ పుస్తకాన్ని తీసుకుని పోయారని గుర్తు చేశారు. ఒక పక్క మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తున్నారని పట్టణంలో పారిశుధ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని అన్నారు. పాలకులకు, అధికారులకు సమస్యల పట్ల కనీస చిత్త శుద్ది లేదన్నారు. అయితే ఈ రోజు సమావేశం జరిగిందా లేదా...? అన్నది అర్థం కాని పరిస్థితి నెలకొంది.

చర్చకు వస్తుందనే కమిషనర్ గైర్హాజరు

పురపాలక సంఘంలో గత కమిషనర్‌తో పాటు ప్రస్తుత కమిషనర్, ఒక ఇంజనీర్, అకౌంటెంట్ కలిసి సుమారు రూ.10కోట్ల వరకు అవినీతి చేశారన్న ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో ఈ విషయాన్ని కౌన్సిలర్లు అడుగుతారనే విని పేరుతో మున్సిపల్ కమిషనర్ సమావేశానికి రాకుండా గైర్హాజరు అయినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. విడియో కాన్ఫరెన్సు కౌన్సిల్ ప్రారంభ సమయానికి పూర్తి అయినట్లు తెలుస్తోంది. ఒక వేళ పూర్తి కాక పోయిన వేరే అధికారులకు భాధ్యత అప్పగించి సమావేశానికి హాజరు కావాల్సి ఉన్నప్పటికి కావాలనే కమిషనర్ హాజరు కాలేదన్న ఆరోపణలు వినపిస్తున్నాయి.

పొలిటికల్ హీట్



ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

చలికాలం వచ్చేసింది. చలి తీవ్రత పెరుగుతున్న సమయంలో ఎన్నికలు సమీస్తుండటంతో పొలిటికల్ హీట్ పెరుగుతోంది. ప్రధాన పార్టీలైన వైసిపి, టిడిపిలో టిక్కెట్లపై కసరత్తు నడుస్తుండటంతో రాజకీయాలు వేడెక్కాయి. ప్రధానంగా వైసిపిలో సమన్వయకర్తల మార్పులుంటాయని ప్రచారం జరుగుతోంది. దీంతోపాటు అధిష్టానం కూడా కొంత మంది నాయకులను ఈ వారంలో పిలిపించి మార్పులు, చేర్పులపై స్పష్టతనివ్వడంతో ఇది మరింత వేడిని రాజేసింది. కదిరి, పెనుకొండలో మార్పులు చేయకుండా సిట్టింగులైన సిద్దారెడ్డి, శంకరనారాయణలకే టికెట్ ఇవ్వాలని నిరసనలు చేపట్టారు. తక్కిన చోట కూడా మార్పులపై ఆందోళనలు నెలకొన్నాయి. ఎవరికి అవకాశం లభిస్తుందోనన్న చర్చ సర్వత్రా నడుస్తోంది. ఈ మార్పులకు అనుగుణంగా ప్రతిపక్ష టిడిపిలోనూ మార్పులు ఉంటాయన్న ప్రచారం నడుస్తోంది. ఇందులో ఎవరికి టిక్కెట్టు ఇస్తారు..ఎవరికివ్వరన్న దానిపైనే అంతటా చర్చ నడుస్తోంది. ఈ రకంగా ఈ వారంలో టిక్కెట్ల ఫీవర్ రాజకీయాల్లో మొదలైంది. ఇకపోతే ఈవారంలో ఉద్యోగులు, కార్మికులు చేపట్టిన పోరాటాలు కూడా వేడిని రాజేస్తున్నాయి. రోజురోజుకు పోరాటాలు తీవ్ర రూపం దాలుస్తున్నాయి. అంగన్‌వాడీలు చేపట్టిన నిరసనలకు 19 రోజులు పూర్తయ్యాయి. ఇక నేతల ఇళ్లను ముట్టడించే కార్యక్రమాలు చేపడుతున్నారు. దీనికి అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు కూడా పాల్గొని మద్దతునిస్తున్నారు. ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, అనంతపురం మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరి, టిడిపి జిల్లా అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు తదితరులు మద్దతు తెలిపారు. మేయరు వసీం కూడా మున్సిపల్ కార్మికుల సమ్మెకు మద్దతునివ్వడం గమనార్హం. అంగన్‌వాడీలకు తోడు ఆశ వర్కర్లు, పంచాయతీలు కార్మికులు, మున్సిపల్ కార్మికులు, కెజిబివి ఉద్యోగులు ఇలా కార్మికులు మొత్తం రోడ్లపైకి వస్తున్నారు. వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పిస్తామంటూ ఎన్నికలకు ముందు , తరువాత ఇచ్చిన మాటను నిలుపుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ప్రభుత్వం ఈ సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు ఉండకపోవడంతో ఆందోళనలు తీవ్రరూపం అవుతున్నాయి. రోజుకొక రూపంలో ఆందోళనలు నిర్వహిస్తున్నారు. అయితే ఈ ఆందోళనను అణచిపెట్టేందుకు ప్రభుత్వం పోలీసుల ద్వారా బలప్రయోగం చేస్తోంది. అయితే కార్మికులు పోరాటంలో ఎక్కడా వెనక్కు తగ్గే పరిస్థితులు కనిపించడం లేదు. పోరాటాలను మరింత తీవ్రతరం చేసేందుకు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వం దిగొచ్చే వరకు పోరాటం ఆగబోదని హెచ్చరిస్తున్నారు. ఇకపోతే ఈ వారంలో ఘోరమైన ప్రమాదాలు చోటు చేసుకన్నాయి. గార్లదిన్నె మండలం కల్లూరు వద్ద ట్రాక్టరుపై బియ్యం అడించుకుని ఇంటికిపోతున్న వారిని బస్సు ఢీకొన్న ప్రమాదంలో రైతులు నలుగురు మృత్యువాతపడ్డారు. ఇది మరువక ముందే శుక్రవారం నాడు మరో ప్రమాదం చోటు చేసుకుంది. నార్పల మండలం కేశేపల్లి వద్ద బైకుపై వెలుతున్న నలుగురు విద్యార్థులు ప్రమాదానికి గురయ్యారు. అందులో ముగ్గురు మృతి చెందగా, మరో బాలుడు తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నాడు. ఈరెండు ప్రమాదాలు అత్యంత విషాదకరమైన ఘటనలుగానున్నాయి. ఎంతో భవిష్యత్ ఉన్న విద్యార్థులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడటంతో ఆ కుటుంబాల్లో తీరని విషాదం నెలకొంది. ఇటీవలి కాలంలో రోడ్డు ప్రమాదాలు సంఖ్య పెరుగుతోంది. అంతక మునుపు వారంలో అనంతపురం రూరల్ మండలంలోనూ ఐషర్ వాహనం ప్రమాదంలో ముగ్గురు కర్నాటకవాసులు మృతిచెందారు.

ప్రమాదంలో కూలీకి గాయాలు

గోరంట్ల రూరల్ : రోడ్డు విస్తరణ పనులలో భాగంగా పాత విద్యుత్ స్తంభాల లైను మారుస్తున్న కూలీకి కరెంట్ షాక్ తగలడంతో స్తంభం పై నుండి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. మండలంలోని కొత్తచెరువు రోడ్డు విస్తరణ పనులలో భాగంగా గుంతపల్లి వద్ద గల గార్మెంట్ సమీపంలో విద్యుత్ లైను మారుస్తున్నారు. ఈ సందర్భంలో విద్యుత్ స్తంభం పై పనిచేస్తున్న కలకత్తా ప్రాంతం లోని మాల్ ధట్టా గ్రామానికి చెందిన తమిజ్ ఉద్దీన్ అనే కూలీ ప్రమాదవశాత్తు కింద పడి గాయపడ్డాడు. గాయపడిన కూలీని మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో హిందూపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు

పుట్టపర్తి రూరల్ : నూతన సంవత్సర సందర్భంగా పోలీసులు విధించిన నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్పీ మాధవ్ రెడ్డి హెచ్చరించారు. జిల్లాలో నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎవరైనా పోలీసుల నిబంధనలు అతిక్రమిస్తే అలాంటి వారిపై చర్యలు తప్పవని అన్నారు. డిసెంబర్ 31 రాత్రి యువకులు మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. బహిరంగ ప్రదేశాల్లో , రోడ్లపై ఎటువంటి వేడుకలకు అనుమతి లేదన్నారు. తల్లిదండ్రులు కూడా వారి పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

బాధితులకు పరామర్శ

కొత్తచెరువు : మండలంలోని పలు గ్రామాలకు చెందిన బాధితులను స్థానిక ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి శనివారం పరామర్శించారు. లోచర్ల గ్రామానికి చెందిన వైసిపి నాయకులు శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే అతని ఇంటికి వెళ్లి ఈశ్వర్ రెడ్డిని పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన నాయకులు రామిరెడ్డి భార్య అనసూయమ్మ అనారోగ్యంతో బాధపడుతుండగా ఆమెను పరామర్శించారు. కోడప గాని పల్లికి చెందిన జగన్మోహన్ బ్రెయిన్ స్ట్రోక్ తో ఇటీవల మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గ్రామానికి వెళ్లి జగన్మోహన్ కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా అగ్రి బోర్డు చైర్మన్ రమణారెడ్డి, నాయకులు రెడ్డప్ప రెడ్డి, అశోక్ రెడ్డి, వెంకటేష్, శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం సబ్ డివిజన్ పోలీస్ స్టేషన్లకు 18 పతకాలు

ధర్మవరం టౌన్ : జిల్లా పరిధిలోని డివిజన్లోని ఏడు డివిజన్ లో గల పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈనెల 27 నుండి మూడు రోజులపాటు పుట్టపర్తిలో ఏపీ పోలీస్ అన్యువల్ స్పోర్ట్స్ మీట్ - 2023 నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ క్రీడలు నిర్వహించారు. ఈ క్రీడల్లో ధర్మవరం సబ్ డివిజన్లో 26 మంది విజేతలుగా నిలిచారు. 18 పతకాలు గెలుచుకున్నారు. వాలీబాల్, బాస్కెట్‌బాల్, షటిల్, కబడ్డీ, జావిరిన్ త్రో, షాట్ పుట్, డిస్కస్ త్రో, పరుగు పందెం లాంటి క్రీడల్లో ధర్మవరం సబ్ డివిజన్‌కు 18 పతకాలతో పాటు, ప్రశంసా పత్రాలు, మెడల్స్, మెమెంటోలు వచ్చాయి.

12 వరకు అభ్యంతరాల స్వీకరణ

ధర్మరం టౌన్ : రాష్ట్ర, జిల్లా, ఆర్డీవో, ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటు నమోదు కార్యక్రమం, అభ్యంతరాల స్వీకరణను జనవరి 12వ తేదీ వరకు పొడిగించినట్లు తహశీల్దార్ యుగేశ్వరి దేవి తెలిపారు. ఆన్‌లైన్, బిఎల్ఓ, స్థానిక తహశీల్దార్ కార్యాలయం ద్వారా ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. జనవరి తుది 22న ఓటరు జాబితాను ప్రకటిస్తామన్నారు. అర్హులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వైసిపి హయాంలో మైనార్టీలకు అన్యాయం : టిడిపి

ధర్మవరం టౌన్ : వైసీపీ ప్రభుత్వం అధికారంలోకిరాగానే ముస్లీం మైనార్టీలకు వచ్చే పథకాలన్నీ రద్దు చేశారని టీడీపీ నాయకులు విమర్శించారు. ముస్లీం కుటుంబాలు పవిత్రంగా భావించే యాసిన్సూర ఫోటోలను టీడీపీ నాయకులు శనివారం ముస్లీంల ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి హిందూపురం పార్లమెంట్ మైనార్టీ సెల్ ప్రధానకార్యదర్శి నాగూర్‌హుస్సేన్, నియోజకవర్గ ముస్లీం మైనార్టీ సెల్ అధ్యక్షులు అత్తార్ రహీంబాషా, మైనార్టీ నాయకుడు రాళ్లపల్లిషరీప్, వార్డు అధ్యక్షులు బిల్లేశీన, మాజీ కౌన్సిలర్ శిలామూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఆలయాన్ని సందర్శించిన జడ్జి

లేపాక్షి : మండలం కేంద్రంలోని వీరభద్రస్వామి దేవాలయాన్ని మధ్యప్రదేశ్‌కు చెందిన జస్టిస్ దినేష్ కుమార్ పలివాల్ కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. వీరికి ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. దేవాదాయ శాఖ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి జడ్జిని సన్మానించారు. అనంతరం ఆయన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బాబు, ఎస్ఐ గోపీ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి హయాంలోనే బిసిల అభివృద్ధి

మడకశిర : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు హయాంలోనే బీసీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందారని నాయీ బ్రాహ్మణ సాధికారిక జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు తెలిపారు. బీసీ సాధికారిక కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని మారుతి నగర్ లో ఇంటింటికి వెళ్లి బీసీలకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు.

పకడ్బందీగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు

కలెక్టర్ అరుణ్ బాబు

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఎస్సీ ఎస్టీ సమస్యల పరిష్కారానికి అధికారులందరూ కృషి చేయాలనికలెక్టర్ అరుణ్ బాబు ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్‌తో పాటు ఎస్పీ మాధవరెడ్డి, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పెనుకొండ సబ్ కలెక్టర్ భరత్, డిఆర్ఒ కొండయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అట్రాసిటీ కేసులకు సంబంధించి బాధితులకు న్యాయం చేయడంతో పాటు పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అట్రాసిటీ చట్టం పైన ఎస్సీ ఎస్టీ ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కమిటీ మెంబర్లకు సూచించారు. జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణం కోసం అర్ధ ఎకరా స్థలాన్ని సేకరించాలన్నారు. ఎస్సీ ఎస్టీ కాలనీలలో అవసరమైన శ్మశాన వాటికలను ఏర్పాటు చేయాలన్నారు. అందుకు ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. వారం రోజుల లోపల రెవెన్యూ అధికారులు స్థల సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి నెల మండలాల పరిధిలో ఒక గ్రామంలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించాలన్నారు. అందుకు ప్రణాళికలు తయారు చేసుకుని అమలు చేయాల్సిన బాధ్యత ఆర్డీవోలు, తహశీల్దార్లపై ఉందన్నారు. ప్రస్తుత సమావేశంలో సభ్యులు లేవనెత్తిన అంశాలపై తదుపరి సమావేశం నాటికి పూర్తిస్థాయిలో పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. సికెపల్లి మండలంలో దళితుల శ్మశాన వాటిక స్థల సమస్య పరిష్కరించడానికి చర్యలు చేపడతామన్నారు. ముదిగుబ్బ మండలంలో జెకెపల్లి తండా ప్రజలకు సిసి రోడ్లు నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎస్సీ ఎస్టీ భూ సమస్యలపై త్వరలో జాయింట్ కలెక్టర్ స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరుగుతుందన్నారు. ఎస్పీ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రధానంగా శ్మశాన వాటికలు ఏర్పాటు చేయాలని సమస్యలను అధికారుల దృష్టికి తెచ్చినప్పుడు వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ అధికారి శివ రంగ ప్రసాద్, ఆర్డీవోలు భాగ్యరేఖ, వంశీకృష్ణ, సురేష్ రెడ్డి, డీఎస్పీలు వాసుదేవన్, హుస్సేన్ పీరా, డిఆర్‌డిఎ పీడీ నరసయ్య, గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రావు, కమిటీ సభ్యులు వీరనారాయణ, ఆరుద్ర, గంగులయ్య, శ్రీనివాసులు, సురేష్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

మ్యానువల్ స్కావెంజింగ్ నిషేధం: కలెక్టర్

ప్రజాశక్తి పుట్టపర్తి అర్బన్

జిల్లాలో మ్యానువల్ స్కావెంజింగ్‌ను (భూగర్భ డ్రైనేజీలో మనుషులతో శుభ్రం చేయు విధానం) పూర్తిగా నిషేధించినట్లు కలెక్టర్ అరుణ్ బాబు తెలిపారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మ్యాన్యువల్ స్కావెంజర్ చట్టం 2013 లోని నియమాలు, మ్యాన్యువల్ స్కావెంజర్లకు పునరావాసం పై కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ తో పాటు ఎస్పీ మాధవరెడ్డి, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, పెనుకొండ సబ్ కలెక్టర్ భరత్, డిఆర్ఒ కొండయ్య, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్కావెంజర్ల నిషేధం ఈనెల 6 నుండి అమలులోకి వచ్చిందన్నారు. ఇప్పటినుంచి భూగర్భ డ్రైనేజీ పరిశుభ్రత కోసం ఏ వ్యక్తిని నియమించడం కుదరదు అన్నారు. అలా ఉల్లంఘించి ఇలాంటి పనులు ఎవరైనా వ్యక్తిని లేదా ఏజెన్సీని వినియోగిస్తే పై చట్టం ప్రకారం రెండు సంవత్సరాల వరకు జైలు శిక్ష, ఒక లక్ష రూపాయల వరకు జరిమానా విధిస్తారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారికి ప్రత్యేక సౌకర్యాలు కల్పిస్తున్నాయని పేర్కొన్నారు. జిల్లాలో అన్ని మున్సిపాలిటీలలో పనిచేసే పారిశుధ్య కార్మికులకు గ్లౌజులు, బూట్లు, మాస్కులు సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మ్యానువల్ స్కావెంజర్లుగాఉన్న వారికి నైపుణ్య అభివృద్ధిలో శిక్షణ ఇచ్చి వారికి ఉపాధి కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఈశ్వరయ్య, నాగలక్ష్మి, లక్ష్మీనారాయణ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

గిరిజన తండాల్లో మౌలిక సదుపాయాలు

జిల్లాలోని వివిధ గిరిజన తండాలలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెసి అభిషేక్ కుమార్, పెనుకొండ సబ్ కలెక్టర్ భరత్, డిఆర్ఓ కొండయ్య, గిరిజన సంక్షేమ అధికారి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో గిరిజన తండా ప్రజలు ఎక్కువగా ఉన్న మండలాలను గుర్తించి వారికి సురక్షితమైన తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇని ఆదేశించారు. విద్యుత్ సౌకర్యం మెరుగుపరచాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. గిరిజన సంఘాల నాయకులు అధికారుల దృష్టికి తెచ్చిన సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణలో పాల్గొన్న టిడిపి నాయకులు

పెనుకొండ : మాజీ ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కుప్పం నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన కనకదాసు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పెనుకొండకు చెందిన టిడిపి నాయకులు పాల్గొన్నారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో కురుబ సంఘం రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్, పెనుకొండ నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ నాయకులు కురుబ కృష్ణమూర్తి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కనకదాసు చిత్ర పటం అందజేత : టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు ఆధ్వర్యంలో శనివారం కుప్పంలో జరిగిన కనకదాసు విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర కురుబ కార్పొరేషన్ మాజీ చైర్ పర్సన్, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవితమ్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడుకి సవితమ్మ కనకదాసు చిత్ర పటాన్ని అందజేశారు.

కురుబలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి : కురుబ కులానికి సంబంధించిన అంశాలను నెరవేర్చాలని టిడిపి జిల్లా అధ్యక్షులు పార్థసారధి చంద్రబాబును కోరారు. కుప్పంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో శనివారం చేపట్టిన కనకదాసు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పార్థసారధి పాల్గొన్నారు. ఈసందర్భంగా కురుబల సమస్యలపై చంద్రబాబుతో ఆయన చర్చించారు.

గొర్రెలకు వ్యాధి నివారణ టీకాలు

ప్రజాశక్తి-బెళుగుప్ప

పారుడు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా శనివారం మండల పరిధిలోని ఎన్.గుండ్లపల్లి, శ్రీరంగాపురం, అంకంపల్లి, యలగలవంక తండా గ్రామాల్లో గొర్రెలు, మేకల కాపర్లకు పారుడు వ్యాధి నివారణపై అవగాహన కల్పించారు. అలాగే 4,795 జీవాలకు పారుడు వ్యాధి(పిపిఆర్) నివారణ టీకాలు వేశారు. మండలంలోని ఇతర గ్రామాల్లో కూడా ఈ టీకాలు వేస్తామన్నారు. పశు వైద్యాధికారి డాక్టర్ ఎ.రమేష్ మాట్లాడుతూ గొర్రెలు, మేకలు రోగాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

శ్రీచైతన్య స్కూల్‌లో ఘనంగా స్పోర్ట్స్ డే



క్రీడాజ్యోతితో విద్యార్థులు, పాఠశాల సిబ్బంది



సాయివిజ్ఞాన్‌లో నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి-అనంతపురం

నగరంలోని రుద్రంపేట శ్రీచైతన్య పాఠశాలలో శనివారం స్పోర్ట్స్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎజిఎం సుబ్బారెడ్డి హాజరై క్రీడా పతాకాన్ని ఎగురవేసి, క్రీడా జ్యోతిని ప్రజ్వలన చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలపై దృష్టి సాదించాల న్నారు. ప్రతిరోజూ వ్యాయామం చేస్తూ దేహదారుఢ్యం, శక్తి సామర్థ్యాలను పెంచుకోవాలన్నారు. క్రీడా పోటీల విజేతలకు పతకాలు అందజేశారు. అనంతరం విద్యార్థులు చేసిన వివిధ రకాల ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో కార్యక్రమంలో ప్రిన్సిపల్ శ్రీదేవి, సరిత, అమరావతి, విజయకృష్ణ, శివప్రసాద్, మధుకర్, విష్ణు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

'శ్రీచైతన్య'లో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు

నగరంలోని శ్రీచైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల-7 బ్రాంచ్‌లో శనివారం ప్రిన్సిపల్ పర్వీన్ అధ్యక్షతన ఆంగ్ల సంవత్సరాది వేడుకలు ఘనంతా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎజిఎం సుబ్బారెడ్డి హాజరై విద్యార్థులు, అధ్యాపకుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమలో ఉన్న చెడుని వదిలి తోటి వారితో మంచిగా ఉండాలన్నారు. లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డీన్ చంద్రమోహన్, ప్రైమరీ ఇన్‌ఛార్జి మాధవి, ప్రీ ప్రైమరీ ఇన్‌ఛార్జి కోమలి, సిబ్బంది పాల్గొన్నారు.

సాయి విజ్ఞాన్‌లో..

నగరంలోని మూడో రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. మేనేజింగ్ డైరెక్టర్లు ఎంపి.శ్రీనివాసులు, కరుణాకర్‌బాబు, ప్రిన్సిపల్ లావణ్య రామ్ విద్యార్థులతో కలిసి కేక్ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కొత్త ఏడాదిలో మంచి ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు.

పౌరహక్కులపై అవగాహన

రొద్దం : పౌరహక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని తహశీల్దార్ అనంతాచారి సూచించారు. శనివారం మండలంలోని తురకలపట్నం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పౌరహక్కులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ రాబర్ట్ విల్సన్, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కొత్తచెరువు : రాజ్యాంగంకల్పించిన ప్రాథమిక హక్కులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ తహశీల్దార్ స్వాతి తెలిపారు. మండల పరిధిలోని పోతులకుంట గ్రామంలోని ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పౌరహక్కులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో వేణు నరేష్ డివిఎంసి సభ్యులు రామాంజనేయులు పోలీసులు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి

ముదిగుబ్బ : ప్రతి ఒక్కరూ క్రీడా స్ఫూర్తి అలవర్చుకోవాలని జెడ్పీటీసీ తిరుమల సేవే నాయక్ అన్నారు. మండలకేంద్రంలో నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న ఆయన క్రీడాకారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ముదిగుబ్బ సర్పంచి లక్ష్మీదేవి చంద్రాయుడు, సచివాలయాల కార్యదర్శి భాస్కర్. ఎంపీటీసీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విజిలెన్స్ అధికారుల తనిఖీలు

ప్రజాశక్తి-అనంతపురం

పామిడి మండలం గజరాంపల్లిలో బి.నాగమణి, ఉరవకొండ మండలం బూదగవిలో పి.రాధమ్మ, చిన్న ముష్టూరులో ఎం.వరలక్ష్మి నిర్వహిస్తున్న రేషన్ షాపులను శనివారం విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. ఇందులో భాగంగా రిజిస్టర్లు, నిల్వలను పరిశీలించారు. దాడుల్లో సిఐ వి.వెంకటరమణ, ఎస్ఐలు శేషగిరి, జయపాల్‌రెడ్డి, ఫణీంద్రనాథ్ రెడ్డి, ఎఒ వాసుప్రకాష్, డిఇఇ యోగేష్ బాబు, ఎఇఇలు టి.రాజశేఖర్, రవీంద్రనాథ్, ఎసిటిఒ సురేష్‌బాబు, సిబ్బంది పాల్గొన్నారు.

కోరం లేక మున్సిపల్ సమావేశం వాయిదా

ప్రజాశక్తి కదిరి అర్బన్

మున్సిపల్ కార్యాలయంలో జరగాల్సిన సర్వసభ్య సమావేశం కోరం లేక శనివారం వాయిదా పడినట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు తెలిపారు. టిడిపి కౌన్సిలర్లు, స్వతంత్ర కౌన్సిలర్లు మాత్రమే హాజరయ్యారు. వైసిపి కౌన్సిలర్లు హాజరు కాకపోవడంతో కోరం లేక వాయిదా పడినట్లు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే సిద్దారెడ్డికి మద్దతుగా నిలిచి శనివారం జరగాల్సిన సర్వసభ్య సమావేశానికి మున్సిపల్ కౌన్సిలర్లు గైర్హాజరైనట్లు తెలుస్తోంది. తమ స్వప్రయోజనాల కోసం ప్రజా సమస్యలపై చర్చించే సమావేశాలకు హాజరుకాకపోవటంపై ప్రతిపక్ష సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

పవన్ కళ్యాణ్ పై వ్యాఖ్యలు సరికాదు : జనసేన

ప్రజాశక్తి కదిరి అర్బన్

జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్‌పై సిఎం జగన్మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు సరికాదని ఆపార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి భైరవ ప్రసాద్ పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమవరంలో చిన్న పిల్లల ముందు పవన్ కళ్యాణ్ వ్యక్తిగత జీవితంపై సిఎం విమర్శలు చేయడం చూస్తుంటే జగన్ మనస్తత్వం ఏపాటిదో అర్థం అవుతోందన్నారు. పవన్‌కళ్యాణ్ లేవనెత్తిన అంశాలపై సమాధానం చెప్పకుండా దొంకతిరగుడు గా వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడి తప్పించుకోవాలని చూడడం సమంజసం కాదన్నారు. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

హోరాహోరీగా 'ఆడుదాం ఆంధ్ర' పోటీలు

ప్రజాశక్తి - బెళుగుప్ప

'ఆడుదాం ఆంధ్ర'లో భాగంగా శనివారం స్థానిక శ్రీ శ్రీనివాసా విద్యానికేతన్ పాఠశాల క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను కరస్పాండెంట్ శ్రీనివాసులు, సర్పంచి సాలిబాయి గంగ్యానాయక్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ క్రీడలు ప్రతిఒక్కరిలో ఉత్సాహం నింపుతాయన్నా రు. యువత క్రీడల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో కాలువపల్లి వ్యాయామ ఉపాధ్యాయుడు చంద్రశేఖర్, కెజిబివి పిడి సంధ్యసుమ, పిడి రాజశేఖర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.